# ఇనాములబిల్లు

[మొదటిపేజీ కొరవ]

"పేర్కొనబడిన ఒక గ్రామము, లేక ఇంద్రిగ లేక శివాయి గ్రామము, ఇనాముగా యివ్వబడినట్లు చెప్పబడిన సందర్భములో, ఇనాముగా యిచ్చుటకు సంబంధించిన విషయముగా నేర్పడు విస్తీర్ణము ఇనాము పెన్ష్యూర్ మీద ఇవ్వబడినను లేక సాముదాయిక కార్యములకు ప్రత్యేకింపబడినను లేక చాకిరీ ఇనాంగా యివ్వబడినను లేక దేవాదాయ, బ్రహ్మాదాయ, ధటవృత్తి యిత్యాదులకు యివ్వబడినను లేక ఇతరవిధములైన కార్యములకు ప్రత్యేకింపబడినను లేక పోరంబోకుగా ప్రత్యేకింపబడినను అట్టి భూములు ఆయా గ్రామం, ఇంద్రిగ లేక శివాయి గ్రామం ఎస్టేటుగా భావింపబడవలెను.

ఈబిల్లు ప్రకారం ఇప్పటికి పూర్తిగా తీర్మానింపబడిన కేసులు పునర్విచారణ చేయుటకు వీలుండదు. జూలై 25 తేదికి ముందే చాల కేసులు తీర్మానమైనవి. ఆ తీర్పులవల్ల శ్రోత్రియం రైతులకు అపారమైననష్టం కలిగింది. కావున చట్టరీత్యా విచారణ జరిపించు కొనేందుకు అవకాశము కల్పింపబడినచో అనేకమంది రైతులకు ప్రభుత్వంవారు మహోపకారం చేసినవారు అవుతారు.

ఇలాంటి ఉపయుక్తమైన సవరణబిల్లును తెచ్చినందుకు పరిపాలకవర్గం అభినందనీయులు. శ్రీ ప్రకాశంపంతులుగారి ఘనమైనకృషితో తయారుచేయబడిన ఎస్టేటుల్యాండుబిల్లులో ఎస్టేటురైతులకు శాశ్వత జిరాయితీ హక్కుతోటి, శిస్తు నిర్ణయముకూడా చేయబడ్డది. కాంగ్రెసు హయములో ప్రజలకు చేయ సంకల్పింపబడిన గొప్ప కార్యములలో ప్రకాశంగారి బిల్లుఒకటి. రైతులు జమీందారీరైతులైనా శ్రోత్రియం రైతులైనా తేడా ఏమీలేదు. జమీందారు, శ్రోత్రియందారు, ఈఇరువురున్నూ రైతునుపీడించే పీక పురుగులే. ఇరువురు రైతు పండించే పంటను దోచుకొనేవారే. ప్రకాశంపంతులు గారికి పేరు ప్రతిష్ఠలుతెచ్చిన జమీందారి బిల్లులో ఇనాం రైతుల హక్కులను కాపాడ ప్రయత్నించకపోవడం అతి శోచనీయమైన విషయం. శ్రోత్రియం రైతులపైన ప్రకాశంగారు సవతితల్లి ప్రేమను చూపినారంటే విస్మయాన్ని కలిగించింది.

## ఈబిల్లు చట్టం కావలెను

ప్రజాభిప్రాయం, శ్రోత్రియం రైతుల ఉద్దేశ్యం పూర్ణంగా బిల్లుకు సుముఖంగావుంది. బిల్లును కొద్ది మార్పులతో వెనువెంటనే చట్టం చెయ్యాలి. రైతు నాయకులు మనరంగాగారు ఈబిల్లుకు తమ అంగీకారాన్ని చూపించినారు రాజధానిలోని అనేక రైతు సంఘాలు బిల్లుకు అనుకూలంగా తీర్మానాలుచేసినవి. ఇనాం రైతులకు అత్యవసరమైన ఇలాంటిబిల్లును సర్కారువారు ప్రచురించి ప్రజాభిప్రాయాన్ని గమనింప సంకల్పించినప్పుడు, న్యాయవాద ప్రముఖుడు మాజీ అడ్వకేటు జనరల్ అయిన టి. ఆర్. వెంకట్రామశాస్త్రిగారు, హిందూ మహాసభ నాయకుడు, సింధూ పుచ్చుకొనేటట్టి, గీతా వ్యాఖ్యానకర్త ఐనటు వంటి దివాన్‌బహదూర్ కె. యస్. రామస్వామిశాస్త్రిగారు ఈబిల్లుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటే విచారాన్ని కలిగించింది. ఇందుచేతనే దేశీయ నాయకత్వం ప్రజల శ్రేయోభివృద్ధినికోరే నిజమైన ప్రజానాయకుల చేతిలో వుండటం అవసరం.

---

శాంతి సమస్యలు సరిహద్దు నిర్ణయాలు.

---

పై విషయములు హాలిక విరుదాంకిత శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు నవంబర్ మాసంలో ఆలిండియా రేడియో మద్రాస్ కేంద్రంనుంచి మాట్లాడుతారు.

---

## నిడుబ్రోలు సభ నిర్ణయాలు.

సాకల్యంగా వచ్చేవారం ప్రకటిస్తాము.

'జమీన్‌రైతు'

జగదీశ్ ఫిలిమ్సువారి

తాసిల్దార్

స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు,
ఎల్లరకు నీతిగొల్పు అద్భుత సాంఘికచిత్రము



వై. వి. రావు, కమలాకొట్నీస్, నారాయణరావు, భానుమతి మొదలగు
సుప్రసిద్ధ నట నటీవర్గము

నవంబరు నెలలో
మీవూరు వచ్చుచున్నది

బుకింగు వివరములకు:

జగదీశ్ ఫిలిమ్సు, ఆరమ్బురోడ్డు, కీల్‌పాక్, మద్రాసు:
దక్కన్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు, బెజవాడ, హైదరాబాదు- (దక్కన్)
జయశంకరఫిలిమ్సు కార్పొరేషన్ లిమిటెడ్, బెంగుళూరుసిటి

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S. I.)